అడల్ట్స్ ఓన్లీ కథ

# ఆత్రం పెళ్ళికొడుకు

''కాదు సుమా... కల కాదు సుమా...'' అనే పాటను పదే, పదే రిపీట్ చేస్తున్న సాగర్ వైపు చిరుకోపంతో చూసింది సుమలత.

''అంత మంచి పాటను ఎందుకలా ఖూనీ చేస్తావు? నీకు పాట మొత్తమొస్తే పాడి వినిపించు లేదా నోర్మూసుకో'' అంది సుమలత.

విద్యాసాగర్ కులాసాగా నవ్వి- ''నన్నొదిలేయ్ తల్లీ! ఏదో నీ పేరు కలిసిందని, నాకు తెలిసిన రెండు లైన్లూ పాడుకుంటే నన్ను పాటకచేరీ చేయమనడం న్యాయంకాదు నీకు'' అన్నాడు.

తనంటే అతడికున్న ఇష్టానికి లోలోపల మురిసిపోతూనే ఓర కంటితో చూసింది.

అది గమనించి కొంచెం ముందుకు జరిగి ''ఓ ముద్దెట్టరాదూ!'' అని అమాయకంగా మొహం పెట్టి అడిగాడు.

అతడు అడిగిన తీరు చూసి, ఆమెకి నవ్వాగలేదు. తన నవ్వుని మునిపంట అదిమిపెట్టి ''ఆ పప్పులేం నా దగ్గర ఉడకవు. నువ్వెన్ని దొంగ వేషాలేసినా లాభం లేదు. అవన్నీ పెళ్ళయ్యాకనే'' అంది తర్జని చూపిస్తూ.


అతడు తప్పయిందన్నట్లుగా లెంపలు వేసుకున్నాడు.

''సరే తల్లీ... నిన్ను పెళ్ళి చేసుకున్నాకనే అధికారికంగా నాదాన్ని చేసుకుంటాను సరేనా!'' అన్నాడు.

అతడి నోరు ధర్మపన్నాలు వల్లిస్తున్నా, కళ్ళు మాత్రం ఆమె శరీరంలోని అణువణువునీ ఎక్స్-రే తీసి మరీ ఆమె అందాన్ని ఆస్వాదించి ఆనందిస్తున్నాయి.

తనని అతడలా గుచ్చి గుచ్చి చూడడంతో ముడుచుకుపోయింది. బుగ్గలెర్రబడి కళ్ళు సిగ్గుతో వాలిపోయాయి.

''ప్చ్...! లాభం లేదు సుమలతా... నిన్నెదురుగా పెట్టుకుని, ఇలా బుద్ధిగా కూర్చోవడం నాకెలా ఉందో తెలుసా... బాగా మధుమేహ వ్యాధి ముదిరిన వాడికి స్వీట్‌షాపులో పని దొరికినట్లుగా ఉంది. పాలకోవాలా నా ఎదురుగా నువ్వున్నా, నిన్ను చూసి గుటకలెయ్యడమే తప్ప ఏం ప్రయోజనం...? ఇక నా వల్ల కాదు. తొందరలోనే మన



ఎ. రాజరాజేశ్వరి

పెద్దలకు చెప్పి నిన్ను ఎప్పటికీ నాదాన్ని చేసుకోవాలి''

సుమలత కిలకిలా నవ్వుతూ లేచి నిల్చుంది. ''ఇక వెళదాం పద బాబూ! నీ ధాటికి నేను తట్టుకోలేను'' ఆమె లేవడంతో అతడు కూడా లేచాడు.

★ ★ ★

కంచంలో అన్నం పెడుతున్న తల్లివైపు చూస్తూ ''అమ్మా'' అని పిలిచాడు సాగర్.

కొడుకు పిలుపుకి తలెత్తి ఏమిటన్నట్లుగా చూసింది జానకి.

సాగర్ కాసేపు నీళ్ళు నమిలి ''మొన్న సుమలత అనే అమ్మాయి గురించీ చెప్పాను కదా! ఏమాలోచించావు?'' అన్నాడు ఆతృతంగా.

'' ఆలోచించడానికేముంది, చెప్పింది విన్నాను'' అంది వచ్చే నవ్వును ఆపుకుంటూ.

సాగర్ కంచంలోని అన్నాన్ని అటూ ఇటూ కెలుకుతూ అన్నాడు. ''అదేనమ్మా! నాకు ఉద్యోగం వచ్చి ఎలాగూ సెటిలైనట్టేగా కదా.. నువ్వు, నాన్నగారు కూడా ఒప్పుకుంటే ఆ అమ్మాయిని చేసుకోవాలనుకుంటున్నాను''

''నీకిష్టమయితే సరా! మంచి-చెడ్డా మేము కూడా ఆలోచించుకోవాలి కదా!''

''ఎలాగయినా నాన్నగారితో చెప్పి ఆ అమ్మాయితో నా పెళ్ళి జరిగేలా చూడమ్మా'' అన్నాడు వేడుకోలుగా.

కొడుకు ఆ అమ్మాయి గురించీ చెప్పిన రోజే భర్త మోహన్‌రావుతో మాట్లాడింది అతడి పెళ్ళి విషయం. అయినా ఆ విషయం వెంటనే చెప్పక, రేపుదయం భర్తతోనే చెప్పించాలని దాటేసింది.

తల్లి కన్నా ముందే లేచి ఆవిడిచ్చే జవాబుకోసం ఎదురు చూస్తున్న కొడుకుని చూసి గుంభనంగా నవ్వుకుని, ''మీ అమ్మతో నీ పెళ్ళి చేసేయమని చెప్పావుట. పిల్లను కూడా చూసి పెట్టుకున్నావని చెప్పింది. వాళ్ళను వచ్చి మాట్లాడమను'' అన్నాడు గ్రీన్ సిగ్నలిస్తూ.

తల్లి, తండ్రి అంత సులభంగా అంగీకరించినందుకు అతడికి గాలిలో తేలుతున్నట్లుగా అయి అర్జంటుగా కలవమని సుమకి ఫోను చేశాడు.

ఎప్పుడూ తాము కలుసుకునే లవర్స్ పాయింటులో మూలగా కూర్చున్నారు.

''ఎందుకంత అర్జంటుగా రమ్మన్నావు! విషయమేమిటి?'' అంది కళ్ళెగరేస్తూ.

''నా వైపు నుండీ మన పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ దొరికింది. మీ వాళ్ళని వచ్చి మాట్లాడమని మా డాడీ చెప్పారు. ఇక నీదే ఆలస్యం. కనీసం ఇప్పుడయినా ఇస్తావా! మ్...'' అంటూ ముద్దుకోసం ముందుకు జరిగాడు.

సుమ కొడతానన్నట్లుగా చేయెత్తి బెదిరిస్తూ వెనక్కి జరిగింది. ''అదేం కుదరదు.. పెళ్ళయ్యే వరకూ నువ్వు మంచి బాలుడిగా మీ ఇంటికి పంపిస్తాను. అంతవరకూ నీ కోరికల గుర్రానికి కళ్ళెం వెయ్యి''



తనని దూరం పెడుతోందని వయసు తొందరని అర్థం చేసుకోవడం లేదని మొదట కొంచెం కోపం వచ్చినా ఆమెలోని నిగ్రహానికి, సాంప్రదాయం పట్ల ఉన్న గౌరవానికి ఇస్తున్న విలువకి మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు. అందుకే అతడికి సుమలతంటే అంతిష్టం.

★ ★ ★

సుమలత ప్రేమ వ్యవహారం ఆమె ఇంట్లో ముందే తెలుసు. ఆమె కంప్యూటర్ కోర్సుకి జాయినప్పుడు అక్కడ పరిచయమయ్యాడు విద్యాసాగర్. అతడు తన కోర్సు పూర్తి చేసుకుని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీరుగా ఉద్యోగం తెచ్చుకున్నా 'లవ్ ఎట్ ఫస్టు సైట్' అన్నట్లుగా ఇద్దరూ ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులై తమ స్నేహాన్ని, ప్రేమని కంటిన్యూ చేస్తూనే ఉన్నారు. ఆ విషయం ఇంట్లో దాచకుండా సుమలత తన నిజాయితీ చాటుకుంది. అతడి వివరాలు తెలుసుకున్న వారికి, కూతురినిచ్చి పెళ్ళి చేయడానికి అభ్యంతరం లేకపోయింది.

సాగర్ పేరెంట్సు కలుసుకోమన్నారని కూతురు చెప్పడంతో వారిని మర్యాద పూర్వకంగా కలసి తమ కూతురు సుమలతని కోడలిగా చేసుకోమని అడిగారు. సుమలత అందాన్ని, అణకువని చూసి తమ కొడుకు సెలక్షన్‌కి సంతోషపడ్డారు.

## శిల్పా యోగా పాఠాలు

**చాలామంది లాగే శిల్పాశెట్టి కూడా ఈమధ్య ఓ యోగా మాస్టర్ దగ్గర యోగా తెగ నేర్చేసుకుని వాటిని సీడీ, డీవీడీల రూపంలో మార్కెట్‌లోకి రిలీజ్ చేసింది కూడా. 'తషన్' సినిమా కోసం మరీ బక్కచిక్కిపోయిన కరీనా కపూర్‌ని పట్టుకుని 'నువ్విలా ఏం బాలేవు. నాజూగ్గా మారాలంటే పద్ధతి ఇది కాదు. నువ్వు ముందు తిరిగి బాగా లావెక్కు. తర్వాత యోగా ద్వారా స్లిమ్ అయ్యావనుకో, నీ పర్సనాలిటీ తీరే వేరుగా వుంటుంది. అందులోని ఆకర్షణే వేరు' అని తెగ పాఠాలు చెప్పిందిట శిల్ప.**

''మాకు కట్నం పట్టింపులేదు. పెళ్ళి ఘనంగా చేస్తే చాలు'' మోహన్‌రావ్ మాటలకు సుమ తండ్రి ఈశ్వర్‌రావు మొహం వికసించింది. ''మీ మంచితనంతో కట్నం వద్దన్నా మేము అమ్మాయికి ఇవ్వదలుచుకున్నది ఇస్తాం అది మాత్రం కాదనకండి'' అన్నాడు.

''మంచిది! అందరికీ అంగీకారమయింది కాబట్టి పంతులుగారిని పిలిచి నిశ్చితార్థానికి, పెళ్ళికి ముహూర్తం నిర్ణయిండ్దాం''

ఈ వార్త విని సుమ, సాగర్‌ల మనసులు ఆనందంతో నాట్యం చేసాయి. ''మన 'లవ్‌స్పాట్'కి రా నీతో పనుంది'' అని రహస్యంగా గుసగుసలాడేడు. సుమ రానన్నట్టు గబగబా తలూపింది. 'పెళ్ళి కుదిరిందంటే ఇక అతగాడి ఆత్రానికి పగ్గాలేయడం కష్టం. అందుకే పెళ్ళయ్యేవరకూ అతడి చేతికి దొరక్క తప్పించుకోవడం ఉత్తమం' అనుకొని తన పేరెంట్స్‌తోపాటు లేచి వెనక్కి చూడకుండా వచ్చేసింది.

ఆమె వెళ్తున్న వైపే సాలోచనగా చూస్తూ తల పంకించాడు సాగర్.

మర్నాడు సుమలత బద్ధకంగా నిద్రలేచింది. ''ఏమిటి? ఇంత సడన్‌గా మెలకువొచ్చిందే!'' అనుకుని పూర్తిగా కళ్లు తెరచింది. ఎదురుగా తల్లి నిలుచుని తనని తట్టి పిలుస్తోంది.

''సుమా! మంచం దిగు. ఆ అబ్బాయి వచ్చి హాలులో కూర్చున్నాడు. నిన్ను పిలవమంటున్నాడు''

ఆ మాటలు చెవిలోకి చేరినగానే దెబ్బకి నిద్రమత్తు, బద్ధకం వదలిపోయి దిగ్గున లేచి కూర్చుంది. ''ఏమిటీ! సాగర్ మనింటికి వచ్చాడా! దేనికి?'' అంది ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేసి చూస్తూ.

''ఏమో! తెలీదు. నీతో మాట్లాడాలిట''

సుమ చటుక్కున మంచం దిగి హాలులోకి వచ్చింది. సాగర్ పేపరు తిరగేస్తున్నాడు. సుమని విష్ చేసాడు 'హాయ్' అంటూ.

సుమ జవాబివ్వక ఇంత పొద్దున్నే రావడానికి కారణమేమై వుంటుందా! అని ఆలోచనలో పడింది.

''సారీ సుమా...! నిన్ను ఇంత పొద్దునే వచ్చి డిస్టర్బ్ చేస్తున్నాను. నిన్న సాయంత్రం మా ఫ్రెండ్సంతా పిక్నిక్‌కి వెళదామని డిసైడ్ చేసారు. సడన్‌గా ఫిక్సవడంతో నీకు ముందుగా చెప్పలేకపోయాను. అయినా నేను స్వయంగా వచ్చి అడిగితే కాదనవన్న నమ్మకంతో వచ్చాను. వెళదాం వస్తావా!'' అన్నాడు.

సుమకి ఎలా రెస్పాండవ్వాలో తెలీక తండ్రి వైపు చూసింది.

''కాబోయే అల్లుడు అందరి ఫ్రెండ్స్‌తో కలిసి పిక్నిక్‌కి పంపించమంటే కాదనడం - అంటే అతడు నొచ్చుకుంటాడేమో! మళ్లీ ఎప్పుడు? తిరిగి వస్తారు బాబూ!'' అన్నాడు.

''సాయంత్రం ఆరు గంటలకల్లా సుమని మళ్ళీ ఇంట్లో దింపేస్తానండీ'' అన్నాడు ఉత్సాహంగా.

తండ్రి వెళ్ళమన్నట్టుగా తన వైపు చూడడంతో ''పది నిముషాల్లో రెడీ అవుతా''నంటూ లోపలకి పరుగెత్తింది.



అన్నట్టుగానే చాలా త్వరగా రెడీ అయి వచ్చింది. నీలం రంగు చీర, బ్లౌజు, తలలో మల్లెపువ్వులు ఒక చేతికి అవే రంగు గాజులు, ఇంకో చేతికి వాచితో నీలిమబ్బు ఆకారం దాల్చి సుమలతగా మారిందనిపించింది.

సుమ తల్లి జీడిపప్పు ఉప్మా, కాఫీ అందించింది. ''ఎందుకండీ ఇప్పుడివన్నీ... ఎలాగూ బయట తింటాం కదా!'' అన్నాడు.

''కాబోయే అల్లుడివి. మా ఇంటికి మొదటిసారొచ్చావు కాదనకు'' అందావిడ నవ్వుతూ.

ఎవరో తరుముకొస్తున్నట్టు గబగబా తినేసి ''మావాళ్ళు ఎదురుచూస్తూ ఉంటారండీ వెళ్ళొస్తా''మంటూ సుమని తీసుకుని ఇంట్లోంచి బయటపడ్డాడు.

ఊరికి పది కిలోమీటర్ల దూరాన హైవేనుండీ కొంచెం లోపలికెళితే అక్కడ అందమయిన రిసార్టుంది. వీకెండ్ ఎంజాయ్ చేయాలనుకునేవారికి, టూరిస్టులకు రూములు అద్దెకిస్తుంటారు. అక్కడి ప్రశాంత వాతావరణం, ప్రకృతి రమణీయత ఎవరినయినా కట్టిపడేస్తుంది.

రూమ్ ఎప్పుడు బుక్ చేసాడో కానీ సాగర్ తన పేరు చెప్పగానే కీస్ అందించాడు రిసెప్షనిస్టు.

అంతవరకూ ఓపిక పట్టిన సుమలత అతడిని నిలదీసింది.

''పిక్నిక్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చావు దేనికి?'' అంది కోపంగా.

అక్కడున్న వాళ్ళు తమవైపు అదోలా చూస్తూ ఉండడంతో ''ప్లీజ్...! లోపలికి వెళదాం రా! నే చెప్పేది విన్నాకా నన్ను తిట్టాలనిపిస్తే తిడుదువుగాని'' అన్నాడు రూము తాళం తీస్తూ.

''పెళ్ళికి ముందు మనం మనసు విప్పి మాట్లాడుకోవాలనిపించి ఈ చోట ఏకాంతం దొరుకుతుందని ఇక్కడికి తీసుకొచ్చాను. సారీ...రా! నీతో అబద్ధం ఆడినందుకు'' అన్నాడు ఆమె భుజం మీద చెయ్యేస్తూ.

ఆమె ఆ చేతిని విదిలించి కొట్టింది. ''యూ... ఛీట్... పిక్నిక్కని నన్ను మోసం చేసి తీసుకొచ్చావు. నిన్నెలా నమ్మాలి''

తలుపు చప్పుడవడంతో అతడు లేచాడు. ఆమె బాల్కనీలోకి వెళ్ళి నిలుచుంది. ప్రకృతి చాలా అందంగా ఉంది. దూరంగా చెరువు. బోటు షికారు చేస్తున్న మనుషులు, చుట్టూ పచ్చని చెట్లూ, వాటి మీద రకరకాల పక్షులు చాలా సందడి చేస్తున్నాయి. సుమ మైమరచి చూస్తోంది. అప్పటికి సాగర్

## ఆర్టిస్ట్ హన్సిక

**దేనిమీదైనా సరైన ఇంటరెస్ట్ వుండాలేగానీ సాధించడానికి పెద్దగా కష్టపడాల్సిన పని వుండదని హన్సిక నిరూపిస్తోంది. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మధ్యలో ఆగిపోయిన చదువుని కొనసాగిస్తున్న హన్సిక ఆమధ్య పరీక్షలు కూడా రాసేసింది. ఇంత పట్టుదల గల హన్సిక మంచి పెయింటర్ కూడానట. ఆమె వేసే చిత్రాలు చూసినవాళ్లు తెగ మెచ్చుకోవడం చూసిన హన్సిక మమ్మీ ఆ పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తే ఎలా వుంటుందా అని ఆలోచిస్తోందిట.**

మీదున్న కోపం కొంచెం తగ్గి అనుకూలంగా ఆలోచించడం మొదలుపెట్టింది.

'ఏం మాట్లాడాలని పిలిచాడో అనవసరంగా అతడిని అనుమానించి, అవమానించడం దేనికి? అతడేం చెడ్డవాడు కాదుగా! అంతగా హద్దు మీరడానికి ప్రయత్నిస్తే అప్పుడే తేల్చుకుంటానతడి సంగతి' అని ధైర్యం తెచ్చుకుని, అతడేం చేస్తున్నాడా? అని లోపలికి తొంగి చూసింది.

అతడు సోఫాలో కూర్చొని టీపాయ్ మీదకి కాళ్ళు జాపుకుని తీరికగా టి.వి. ఛానల్సు మార్చడంలో బిజీగా ఉన్నాడు. సుమకి నవ్వొచ్చింది. 'తనని పలకరిస్తే క్లాసు పీకుతానని కాబోలు ఈ పద్ధతి ఎంచుకున్నాడు'

ఆమె సోఫాలో ఒక చివరగా కూర్చుంది. తన నెంతకీ పట్టించుకోకపోవడంతో ఆమెకి విసుగొచ్చి లేచింది. ''ఓ.కె. నేను ఇంటికెళుతున్నాను మా వాళ్ళతో పిక్నిక్ క్యాన్సిలయినట్లు చెప్తాను'' అంది వెళ్ళబోతూ.

ఊహించని రీతిలో ఆమె చేయి పట్టి ముందుకు గుంజాడు. ఆ విసురుకి నిలదొక్కుకోలేక అతడి ఒళ్ళోకి వచ్చిపడింది. చటుక్కున లేవబోతుంటే ఆమె నడుము చుట్టూ చేతులు వేసి తన గుండెకు హత్తుకున్నాడు. అతడి బిగి కౌగిలిలో ఉక్కిరి బిక్కిరయ్యింది. అతడి వెచ్చటి ఊపిరి తగిలి చక్కిలి గింతలు పెడుతోంది. అతడి పెదవులు ఆర్తిగా ఆమె మొహాన్ని తడుముతుంటే సుమలతకి ఏదో మైకం ఆవహించి పరవశంగా అతడి మెడ చుట్టూ చేతులు బిగించింది.

అకస్మాత్తుగా కళ్ళు తెరిచిన సుమలత తననావహించిన మత్తు నుంచీ బయటపడుతూ అతడి చేతులు నెట్టేయబోయింది. అతడు ఎరుపురంగులోకి మారిన బుగ్గను ముద్దాడాడు. సుమలత కర్థమయ్యింది. అతడి దూకుడుకు అడ్డుకట్ట వేయకపోతే పెళ్ళికి ముందే 'అనర్థం' జరిగిపోతుందని గ్రహించుకుంది.

అతడి మీద కోపం తెచ్చుకున్నా బుజ్జగించి దారికి తెచ్చుకోవడమే నయం! తను కోపించిన కొద్దీ పంతంతో రెచ్చిపోతాడు. అప్పుడతడిని ఆపడం ఇంకా కష్టం.

''సాగర్ ప్లీజ్...! ఇక ప్రొసీడవకు. నిన్ను నమ్మి వచ్చాను. పెళ్ళి జరిగింతర్వాత నీ ఇష్టం. పవిత్రంగా జరిగే ఈ కార్యం నన్ను నీ బిడ్డల తల్లిగా మారుస్తుంది. పెళ్ళి కాకుండా జరిగేది తాత్కాలికంగా సంతోషాన్నిచ్చినా జీవితంలో చెరగని మచ్చగా మిగిలిపోతుంది. అది నీకిష్టమా!''

బేలగా అడుగుతున్న సుమలతను చూడగానే అతడి ఆవేశం పొంగే పాలమీద నీళ్ళు చల్లినట్లుగా చప్పున చల్లారిపోయింది. చటుక్కున ఆమెని వదలిపెట్టి, సర్దుకుని కూర్చున్నాడు.

మాటలు రానట్లుగా మొహమాటంగా తలొంచుకుని కూర్చున్న సుమలతని చూసి అతడికి ప్రేమ తరంగంలా పొంగింది. ''థాంక్స్ సుమా...! సరయిన సమయంలో నన్ను మేల్కొలిపావు. ఫీల్ ఫ్రీ...! ఇప్పుడిక నీ ప్రేమికుడిని మాత్రమే! సాయంత్రం వరకూ హాయిగా గడిపి వెళ్ళిపోదాం'' అన్నాడు.

సుమలత తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది. 'హమ్మయ్య! తను అనుకున్న దానికన్నా మంచి వాడే. నిగ్రహం పాటించి, హద్దు దాటడం లేదు. తనకిక భయం లేదు. పెళ్ళయిన తర్వాత ఎప్పుడయినా ఇక్కడికి వచ్చినా తొలి ముద్దు మాధుర్యం గుర్తుచేసుకోవచ్చును'

సాగర్ లేచి ఆమెకి చేతి నందిచ్చాడు. ''పద... అలా వెళ్ళి బోటు షికారు చేద్దాం'' అన్నాడు.

ఇద్దరూ అలసిపోయే వరకూ కబుర్లు చెప్పుకుంటూ చేతిలో చేతిని పెనవేసి నడిచారు. బోటు షికారు చేసారు. రూముకి చేరుకుని భోజనం తెప్పించుకున్నారు.

''నాకు ఎలాగూ ముద్దు పెట్టలేదు. కనీసం ముద్ద పెట్టు'' అంటూ నోరు తెరిచాడు. అతడి చిలిపితనానికి సిగ్గుపడుతూనే నోటికందించింది. ఇంట్లో పది నిముషాల్లో ముగించే భోజనం గంట పట్టింది తిని లేచేసరికి.

భోజనం చేసి టి.వి. చూస్తూ సోఫాలో కూర్చున్నారు. అతడు ఆమె ఒడిలో తలపెట్టుకుని రిలాక్స్‌డ్‌గా పడుకున్నాడు. ఒక క్షణం సంకోచించింది. అతడు చిన్నబుచ్చుకుంటాడేమోనని పట్టించుకోనట్లుగా అతడు చెప్పే కబుర్లు వింటూ టి.వి. చూస్తూ ఇద్దరూ నిద్దర్లోకి జారుకున్నారు. అలా ఎంత సేపయ్యిందో పడుకుని...

-బెల్లు చప్పుడుకి ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. అతడి చెయ్యి తన మెడని చుట్టి ఉండడంతో పూర్తిగా అతడి మీదకి ఒరిగిపోయింది. తన వక్షం అతడి మొహాన్ని తాకుతోంది. లేచి సరిగ్గా కూర్చొని అతడి జబ్బమీద ఒక్కటి చరిచింది.

''సాగర్...! లే! ఎవరో బెల్లు కొట్టారు. టైము కూడా నాలుగయ్యింది'' అంది అతడిని కుదుపుతూ.

బద్ధకంగా కళ్ళు తెరిచిన అతడు ఆమెనంత చేరువలో చూసి ఆమెను ముందుకు వంచి ముద్దాడబోయాడు. మళ్ళీ బెల్లు మోగడంతో లేచి తలుపు తీసాడు. ''రూమ్ సర్వీస్ సార్! టీ ఏమయినా తెమ్మంటారా?'' వినయంగా అడుగుతున్న అతడిని రెండు పీకాలనిపించింది మంచి ఛాన్సు పోగొట్టినందుకు. కానీ అవసరం తమది కాబట్టి సమోసా, టీ ఆర్డరిచ్చాడు.

సుమ ఫ్రెషప్ అయి వచ్చింది.



## డోంట్ కేర్!

**ఊర్మిళ ఇండస్ట్రీలో కొంతమందితోనే ఫ్రెండ్లీ వుంటుంది. ఇంకొంతమందికి దూరంగా వుంటుంది అనే టాక్ వుంది. దాని గురించి ఆమె ప్రస్తావిస్తూ- 'అందరూ ఫ్రెండ్స్ అయిపోలేరు. నేనయితే వీలైనంతవరకూ ఫ్రెండ్లీగా వుండేందుకు ప్రయత్నిస్తాను. కానీ కొంతమంది ప్రవర్తనల బట్టి వాళ్లకి దూరంగా వుంటాను. అయితే ఊర్మిళ ఫలానా వాళ్లతో ఫ్రెండ్షిప్ ఎందుకు చేయడం లేదు- అని కనుబొమలు ఎగరేసే వాళ్లనీ గమనిస్తుంటాను. నాకు నచ్చేవాళ్లతోనే ఫ్రెండ్లీగా వుంటాను. దట్స్ ఇట్. దీని గురించి ఎవరేం అనుకున్నా డోంట్ కేర్' అని తేల్చిపారేసింది ఊర్మిళ.**

''స్నాక్సు తీసుకుని బయలుదేరుదాం సాగర్! మళ్ళీ చీకటయిపోతే కష్టమవుతుంది'' అంది.

''అప్పుడే వెళదామా... ఊహూ... కాసేపుందాం. ఇంకో గంట కబుర్లు చెప్పుకుందాం'' చిన్న పిల్లాడిలా మారాం చేస్తున్న అతడిని వెక్కిరించింది సుమ.

అతడు బుంగమూతి పెట్టాడు. రేగినట్లున్న జుట్టుని సరిచేసుకుందుకు అద్దం వైపు తిరిగింది. వెనకనుండీ వెళ్ళి ఆమెను కౌగిలిలోకి తీసుకున్నాడు. ''ఏయ్! మళ్ళీ... ఏంటిది?'' అంది విడిపించుకుంటూ.

''చాలా థాంక్స్ సుమా! ఈ రోజు మనం పంచుకున్న భోజనం, గడిపిన మధుర క్షణాలు ఎప్పటికీ మర్చిపోలేను. మన పెళ్ళయ్యాకా మళ్ళీ మనం ఇక్కడికే వద్దాం. సరేనా!''

సుమలత సరేనంటూ మంత్రముగ్ధలా తలూపింది.

★ ★ ★

సుమలత-సాగర్‌ల పెళ్ళి చాలా ఘనంగా జరిగింది.

కట్నం కూడా తీసుకోకపోవడంతో పదికాలాలు గుర్తుంచుకోనేలా మర్యాదలు జరిగాయి. అందరి మొహాల్లో సంతోషం, సంతృప్తి.

అయినా విద్యాసాగర్‌కి చాలా అసహనంగా ఉంది. చీటికీ, మాటికీ వాచ్ వంక దృష్టిపెట్టి టైమ్ చూసుకుంటున్న అతడిని స్నేహితులు ఆట పట్టించారు. ''ఏమయిందిరా నీకు? అలా ముటముటలాడుతున్నావు! సంగతేంటిరా...!''

ఏం చెప్పగలడు? తన భావాలు ఎవరితో పంచుకోగలడు? తనకీ క్షణంలో తన భార్య సుమలత తను మాత్రమే ఉండే ఏకాంతం కావాలి. మిగిలిన వారంతా ఎక్కడి వారక్కడే మాయమయిపోవాలి. ఇదెలా జరుగుతుంది?

పెద్దలంతా 'ఆ' శుభ ముహూర్తం నిర్ణయించి ఏకాంతం కల్పించాల్సిందే.

అతడందరినీ వదలించుకుని తనకి కేటాయించిన గదిలో రెస్టు తీసుకుంటానని చెప్పి వచ్చి కూర్చున్నాడు. సుమలతది నిన్నటి వరకూ ఒక రకమయిన అందమయితే ఈ రోజు పెళ్ళికూతురు అలంకారంతో మెరిసిపోతోంది. ఇంకా కొన్ని గంటలు గడిచి రాత్రయ్యిందంటే ఆ సౌందర్య దేవత తన స్వంతమవుతుంది.

అతడి ఆలోచనలు, కళ్ళు సుమలత చుట్టూ తిరుగుతున్నాయి. పెళ్ళి అయిపోవడంతో ఎక్కడి వారక్కడ జారుకున్నారు. రాత్రి శోభన ముహూర్తం ఉంది. సాయంత్రం జరగాల్సిన దంపత తాంబూలాలకోసం ముఖ్యమయిన బంధువులు ఉండిపోయి, పెళ్ళి అలసటవలన విశ్రాంతి దశలో ఉన్నారు.

ఎక్కడా అలికిడి లేదు. తనవైపు బంధువులు, పేరెంట్సు అక్కడ ఏర్పాట్లు చూడాలని తమింటికెళ్ళారు. మంచి సమయం దొరికిందని సుమలత ఎక్కడయినా కనిపిస్తే బాగుండునని అంతటా వెదికాడు. చివరికి స్టోరు రూములో దొరికింది. అటు తిరిగి నిలబడి ఏవో సర్దుతోంది. ఆమెనలా ఒంటరిగా చూసేసరికి అతడిలో చిలిపి ఊహలు తొంగి చూసాయి. రక్తం వేగంగా ఉరకలేసింది. తనను గమనించి సిగ్గుతో పారిపోకుండా ఉండడానికి ఏమాత్రం అలికిడి చేయక నెమ్మదిగా ఆమె వెనకాల చేరాడు. ఆమె డబ్బా మూత తీసి స్వీటు నోట్లో పెట్టుకుంది.

ఇదే సందని ఆమెని గాఢంగా కౌగిలించుకున్నాడు. ఆ హఠాత్ సంఘటనకు ఆమె విస్తుబోయి వదిలించుకోవాలని పెనుగులాడసాగింది.

అతడేమాత్రం లెక్కచేయక ఆమెను మరింతగా తన వైపుకి లాక్కొని ముద్దుల వర్షం కురిపిస్తూ తనవైపు తిప్పుకోవాలని ప్రయత్నించసాగాడు. ఆమె స్వీటు తినడం పూర్తయినట్లుంది. అతడిని ఒక్కసారిగా విదిలించేస్తూ కెవ్వున కేక పెట్టింది. ఆమె మొహం వైపు చూసిన అతడు కూడా అంతే గట్టిగా అరిచాడు.

ఆ అరుపులకు బంధువులంతా వచ్చి చేరారు ఏమయిందంటూ. అంతసేపూ తను సుమలతను కౌని సరసమాడిన ఆమె మిర్రి మిర్రి చూస్తోంది. వెనక నుండీ చూస్తే ఒడ్డు, పొడుగు, వంటి రంగుతో పాటు చీర కూడా సుమ కట్టుకున్న చీర రంగే. ఆమె సుమ కజిన్ రజని.

జరిగిన పొరపాటుకి అతడు సిగ్గుపడిపోతే రజని అది అవకాశంగా తీసుకుని బావ చేసిన పని అందరికీ వల్లిస్తోంది.

''ఏమయ్యా! ఎర్రచీర కట్టుకున్న వాళ్ళంతా నా పెళ్ళాలే అన్నాడట వెనకటికెవడో...! నీ ధోరణి కూడా అలాగే ఉంది. ఏమమ్మోయ్! సుమలతా! మళ్ళీ ఈ పొరపాటింకెవరితోనూ జరక్కుండా మీ ఆయన్ని జాగ్రత్తగా చూసుకో'' అని హాస్యమాడేరు.

సుమ సాగర్‌వైపు కొరకొరా చూస్తూ వెళ్ళిపోయింది. రజని- సాగర్ దగ్గరకొచ్చి సన్నగా కన్నుగీటి ''థేంక్స్ బావా!'' అంది.

అతడు తల పట్టుకున్నాడు. పెళ్ళయినా మొదటి ముద్దు వేరే స్త్రీతో మొదలయిందేమిటని! తనని 'ఆత్రం పెళ్ళికొడుకని' ఆటలు పట్టిస్తున్న బంధువులను చూసి వెర్రినవ్వు నవ్వాడు.

☆

## అమీషా ఆశలు!

**అమీషా పటేల్‌కి ఈమధ్య కాలంలో చెప్పుకోదగిన హిట్ లేదు. అందుకనే తను ఇప్పుడు నటిస్తున్న 'థోడా ప్యార్ థోడా మాజిక్' అనే సినిమా మీద తెగ ఆశలు పెట్టుకుందిట. ఈ సినిమాలో తన పాత్ర టోటల్ డిఫరెంట్‌ట. అలాగే సైఫ్ అలీ ఖాన్‌తో చేసిన ఓ పాట భలే హుషారుగా కూడా వుంటుంది అని వక్కాణిస్తోంది. బానే వుంది. కానీ మరీ ఆశలు పెట్టుకున్నా మంచిది కాదు కదా!**



కథా నిలయం
శ్రీకాకుళం